

keratam.in www.digital.keratam.in
కెరటం
డిజిటల్ విప్లవం
ఆదివారం, 20 నవంబర్ 2022 పేజీలు : 08

## ఆపద ఎలాంటిదైనా

ముఖ్య అతిథులుగా విచ్చేసిన మంత్రి పువ్వాడ, ఎంపీలు నామ, వద్దిరాజు, ఎమ్మెల్సీ తాతా మధు, నగర మేయర్ నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్

# వ్యాపారులను ఆదుకుంటా

### వర్తక సంఘం పాలక వర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ హామీ

- అట్టహాసంగా వర్తక సంఘం పాలకవర్గం ప్రమాణస్వీకారమహోత్సవం
- ముఖ్యఅతిథులుగా విచ్చేసిన మంత్రి పువ్వాడ, ఎంపీలు నామ, వద్దిరాజు, ఎమ్మెల్సీ తాతా మధు
- ఆపదలో ఉన్న వ్యాపారులను ఆదుకుంటా రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- వర్తకవ్యాపారులకు అండగా రాష్ట్ర సర్కార్
- వర్తక సంఘ పాలకవర్గం చేత ప్రమాణస్వీకారం చేయించిన ప్రముఖ న్యాయవాది పీబీ శ్రీరాములు
- అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు
- సందడిగా మారిన చాంబర్ ప్రాంగణం

వనం నాగయ్య, కెరటం న్యూస్



ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఖమ్మం వర్తక సంఘానికి ప్రత్యేక చరిత్ర ఉందనీ, వ్యాపార రంగానికి ఖమ్మం తలమానికమని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం నగరంలోని వర్తక సంఘం కార్యాలయంలో శనివారం జరిగిన చాంబర్ కామర్స్ నూతన పాలకమండలి, వివిధ శాఖల వ్యాపారుల ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధిలో నగరం దూసుకెళ్తోందన్నారు. ఫలితంగానే వాపార, వర్తక సంఘాలు వృద్ధి చెందుతున్నా యన్నారు. చాంబర్‌కు అనుసంధానంగా ఉన్న ఖమ్మం వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి తోడ్పడతా మన్నారు. రూ.10కోట్ల నిధులతో ఆధునీకరిస్తు న్నామన్నారు. వ్యాపారులు ఐకమత్యంతో ముందుకు సాగాలన్నారు. ఆపదలో ఉన్న వ్యాపారులను ఆదుకుంటామన్నారు. ఏ సమయంలోనైనా తన ఇంటి తలుపు తట్టవచ్చని భరోసానిచ్చారు. ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధులు మాట్లా డుతూ.. ఖమ్మం వర్తక సంఘానికి దశాబ్దాల చరిత్ర ఉన్నదన్నారు. నూతనంగా ఎన్నికైన బాధ్యులు పాత తరం చూపిన మార్గంలో నడవా లన్నారు. వర్తక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చిన్ని కృష్ణారావు, మెంతులు శ్రీశైలం మాట్లాడుతూ.. వర్తక సంఘం ఎన్నికలకు సహకరించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞ తలు తెలిపారు. భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి అధ్యక్షతన ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఎన్నికల అధికారి పీబీ శ్రీరాములు పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. నగర మేయర్ నీరజ, ఖమ్మం ఏఎంసీ చైర్పర్సన్ లక్ష్మీప్రసన్న కార్యక్రమానికి జోతి ప్రజ్వలన చేశారు. కార్యక్ర మంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహే శ్వరరావు, సుడా చైర్మన్ విజయకుమార్, వర్తక సంఘం గౌరవ అధ్యక్షుడు మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు కొప్పు నరేశ్, ఉపాధ్యక్షుడు సోమా నరేశ్, సహాయ కార్యదర్శి మన్నెం కృష్ణ, కోశాధికారి తల్లాడ రమేశ్, దిగుమతిశాఖ బాధ్యులు దిరిశాల వెంకటేశ్వరరావు, ముత్యం ఉప్పలరావు, కమర్తపు మురళి, మాటేటి నాగేశ్వరరావు, నున్నా మాధవరావు, వెంపటి లక్ష్మీనారాయణ, కురువెళ్ల ప్రవీణ్ కుమార్, కొత్తమాసు హేమసుందర్‌రావు, మార్కెట్ కార్యదర్శి రుద్రాక్షి మల్లేశం, అధికారులు పాల్గొన్నారు.

**ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శనలు**

శనివారం సాయంత్రం ఖమ్మంలో జరిగిన వర్తక సంఘం నూతన పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం ఆద్యంతం కన్నుల పండువగా జరిగింది. చిన్నారుల నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కాగా చాంబర్ అధ్యక్షులుగా రెండో సారి పగ్గాలు చేపట్టిన చిన్ని కృష్ణారావు దేవుని సాక్షిగా అని ప్రమాణం చేయగా, ప్రధాన కార్యదర్శి మెంతుల శ్రీశైలం మాత్రం 'నా మనస్సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను' అంటూ వేదికపై ప్రమాణ స్వీకారం చేశారు. ప్రముఖ న్యాయవాది పీబీ శ్రీరాములు అన్ని శాఖల అధ్యక్ష, కార్యదర్శులు, ఈసీ సభ్యులు, సెంట్రల్ ఈసీ సభ్యులు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష, కార్యదర్శులు, పాలకమండలి సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.











## నృత్య శిక్షణా తరగతులను ప్రారంభించిన వీపీ గౌతమి



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

టీ ఎన్ జీ ఓ ఫంక్షన్ హాల్ నందు నృత్య శిక్షణా తరగతులను ఖమ్మం జిల్లా కలెక్టర్ వీ పి గౌతమ్ సతీమణి గౌతమి తో కలిసి ప్రారంభించిన టీ ఎన్ జీ ఓ జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హాసన్ …ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సాగర్ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ నందగిరి శ్రీను అసోసియేట్ ప్రెసిడెంట్ చుంచు వీరనారాయణ కోశాధికారి భాగం పవన్ కుమార్ నగర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా కార్యదర్శి కట్టా నవీన్ మహిళ విభాగం అధ్యక్షురాలు శాబాసు జ్యోతి కార్యదర్శి స్వప్న, ఉపాధ్యక్షురాలు ఏ జ్యోతి రఘునాధపాలెం అధ్యక్షురాలు సాయి షిరిన్మయి వైరా యూనిట్ అధ్యక్షురాలు స్వప్న ,మల్లీశ్వరి, శ్రీలక్ష్మి, వై శ్రీనివాసరావు, మెడికల్ ఫోరం అధ్యక్షులు ఫిరంగి శ్రీను, కరణ్ సింగ్, పురుషోత్తమ రెడ్డి, బుద్ధ రామకృష్ణ, డ్రైవర్స్ అసోసియేట్ జిల్లా అధ్యక్షులు హకీమ్, రజబ్ అలీ, పాల్గొన్నారు.

## “త్రివేణి పాఠశాలలో విద్యార్థి వికసనం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

త్రివేణి పాఠశాలలో శనివారం హైస్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, డైట్ కాలేజి లెక్చరర్, పదవతరగతి ఇంగ్లీషు పుస్తక రచయిత వై.జి.కె మూర్తి ఈ సందర్భంగా మార్గ దర్శనం చేశారు. విద్యార్థులు తమ వ్యక్తిత్వ వికాసం కోసం వారిలో పాజిటివ్ ఆలోచనా విధానం అలవాటు చేసుకోవాలని, సమయ పాలన, మంచి ఆహారపుటలవాట్లు, వ్యక్తి గత క్రమశిక్షణ, కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసుకోవడం, సరైన లక్ష్యాన్ని నిర్ధారించుకోవడం, అనవసరపు ఆలోచనలను నియంత్రించు కోవడం ద్వారా విద్యార్థులు తమ చదువులలో మంచి ఫలితాన్ని సాధించవచ్చు అని తెలిపారు. ఈ రకంగా విద్యార్థులు కనుక ప్రయత్నం చేస్తే తప్పక విజయం సాధించ వచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రివేణి – కృష్ణవేణి పాఠశాలల అధిపతి వై. వెంకటేశ్వర రావు, సి.ఆర్.వో మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, క్యాంపస్ ఇంచార్జి చార్లెస్, అకడమిక్ ఇంచార్జ ముస్తఫా, ఐఐటి అకడమిక్ ఇంచార్జ అశోక్ , ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ సందీప్ మరియు ఉపాధ్యాయ, ఉపాధ్యాయినిలు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# జయశంకర్ విగ్రహావిష్కరణ

## కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు



**సత్తుపల్లి, కెరటం న్యూస్**

సత్తుపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పూర్వ విద్యార్థి, ప్రస్తుత ఖమ్మం జిల్లా గ్రంధాలయ కమిటీ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు అందించిన ప్రో.కొత్తపల్లి జయశంకర్ సార్ విగ్రహాన్ని పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేయగా శనివారం నాడు జరిగిన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ మరియు పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ తో కలసి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. ముందుగా పాఠశాలకు చేరుకున్న వారికి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంలో విద్యార్థులతో ఎంపీ నామ నాగేశ్వరరావు ఆప్యాయంగా ముచ్చటించారు . అనంతరం విగ్రహ ఏర్పాటుకు సహకరించిన వారిని అలానే ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, గ్రంధాలయం కమిటీ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసుంపూడి మహేష్, ఎంపీపీ దొడ్డా హైమవతి, పట్టణ పార్టీ అధ్యక్షుడు షైక్.రఫీ, వల్లభనేని పవన్, పి వెంకటేశ్వరరావు సహా పలువురు నాయకులు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఎ






జయశంకర్, అబ్దుల్ కలాం విగ్రహావిష్కరణలో చేస్తున్న ఎంపీలు నామ, వద్దిరాజు, ఎమ్మెల్యే సండ్ర, ఎమ్మెల్సీ తాతా మధు, పార్టీ ముఖ్య నాయకులు





## అరవింద్ ఇంటిపై దాడికి నిరసనగా

# టీఆర్ఎస్ దిష్టిబొమ్మ దహనం



**నేలకొండపల్లి, కెరటం న్యూస్**

హైదరాబాద్ లో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఇంటిపై శుక్రవారం టీఆర్ఎస్ నాయకులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ శనివారం చర్ల మండల కేంద్రం లో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు నక్కా కన్నయ్య ఆద్వర్యంలో భారతీయ జనతా పార్టీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది..ఈ సందర్భం గా నియోజక వర్గ జాయింట్ కన్వీనర్ బిట్రగుంట క్రాంతి కుమార్,మండల అధ్యక్షులు నక్కా కన్నారావు లు మాట్లాడుతూ రాష్ట్రం లో బిజెపి ఎదుగుదలను భరించలేక,అభద్రతా భావంతోనే ఈ చర్యలకు పాల్పడ్డారని వారు అన్నారు.బిజెపి నాయకులు కవితను బీజేపీలో జాయిన్ కావాలని అడిగినట్లు కేసీఆర్ బహిరంగంగా ప్రెస్మీట్ లో చెప్పారని తన తండ్రికి జవాబు చెప్పలేక,కౌంటర్ ఇవ్వడం చేతకాక ఒక ప్రజా ప్రతినిధి ,పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ పై వ్యక్తిగతంగా విమర్శించడం, ఇంటిపై దాడులకు దిగడం వారి పిరికితనానికి నిదర్శన మని అన్నారు..రాజకీయ విమర్శలను రాజకీయంగా నే ఎదుర్కోవాలని ,అభద్రతా భావం తో అరవింద్ ఇంట్లో వస్తువులు పగలగొడుతూ, బీభత్సం సృష్టిస్తూ బెదిరింపులకు దిగిన టీఆర్ఎస్ నాయకులపై నాన్ బెయిల్బుల్ కేసులు నమోదు చేసి ప్రజాస్వామ్యం ను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు.. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని తెలిపారు....ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి పుగాకు పూర్ణ చందు,కార్యదర్శి ఆలెం సమ్మయ్య,బిజెవైఎం డివిజన్ కన్వీనర్ నల్లూరి ఉదయ్,మానిక రావు నవీన్,షేక్ ముజహిద్దిన్ తదితరులు పాల్గొన్నారు....

# పిల్లలు పువ్వుల వంటి వారు

## ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ నీలిమ




**భద్రాచలం నవంబర్ 19, కెరటం న్యూస్**

చైల్డ్ లైన్ 1098 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారి ఆధ్వర్యంలో బాలలతో స్నేహపురిత వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ప్రత్యేకంగా బాలలపై వేధింపుల నిర్మూలనా దినం సదర్భంగా స్థానిక కాలేజి గ్రౌండ్ నందు వాకర్స్ మరియు అక్కడ ఉన్న వారికి బాలలకు బాలలపై వేధింపులు గురించి, బాలల హక్కుల గురించి చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ రాజ్ కుమార్ వివరించారు. తదుపరి స్థానిక కస్తూరిబా బాలికల విద్యాలయంలో కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ నీలిమ పిల్లలు పువ్వుల వంటి వారు, బాలల హక్కులు మరియు వారి రక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని తెలియజేసారు. పట్టణ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగరాజు రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు అన్ని వేళలా పోలీస్ బాలలకు రక్షణగా ఉంటుంది, గోల్ సెట్ చేసుకుని దానిని రీచ్ అవ్వాలి అని తెలియజేసారు. చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ రాజ్‌కుమార్, బలాల హక్కులు, బాలలపై జరుగు వేధింపులు గురించి, పిల్లలపై హింస దోపిడీ గురించి వివరించారు. గోడపత్రికలు మరియు చైల్డ్ లైన్ సే దోస్తీ రిస్టు బ్యాండ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్య అధికారి సమ్మయ్య, సి.డి. పి.ఓ సలోమీ, లీగల్ ఎయిడ్ అద్వకేట్, చైల్డ్ లైన్ సిబ్బంది సుబ్రహ్మణ్యం, బషీర్, ప్రభాస్, లలిత, సారిక, రమాదేవి, సఖి అడ్మిన్ శుభశ్రీ, కె.జి.బి.వి,ఎస్.ఓలీల, మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# గ్రామాలలో వైద్య సదుపాయాలుమెరుగు పరచాలి

**భద్రాచలం నవంబర్ 19, కెరటం న్యూస్**

భద్రాచలం డివిజన్లో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడ్ ఎం.ఎల్.హెచ్.పి కొత్తగా 92 మందిని వైద్య ఆరోగ్యశాఖ నియమించడం జరిగింది. వారిలో భద్రాచలం డివిజన్లో 41 మంది ఉన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్యంగా పరిధిలో సబ్ సెంటర్ పరిధిలో నియమించడం జరిగింది. ఈ సమావేశంలో డాక్టర్ రాజకుమార్ డీడీమహెూ మాట్లాడుతూ సబ్ సెంటర్ పరిధిలో ఉన్న గ్రామాలలో అన్ని వ్యాధులకు సంబంధించి డేటా కలెక్ట్ చేసుకుని సబ్ సెంటర్ లెవెల్ మారుమూల గ్రామాల్లో అందరికీ అన్ని వ్యాధులపై అవగాహన కల్పిస్తూ వైద్యం అందిలాగా కృషి చేయాలని తెలియజేయడం జరిగింది. అన్ని నేషనల్ ప్రోగ్రామ్స్ పై అవగాహన కలిగి ఉండాలని తెలియజేయడం జరిగింది. గ్రామాల్లో అసంక్రమిక వ్యాధులు సీజనల్ వ్యాధులు గుర్తించి ప్రభుత్వం అందించే మందులను వారికి అందే విధంగా చూడాలని తెలియజేశారు. అదేవిధంగా గర్భిణీ లకు పరీక్ష చేసి రక్తం నమూనాలను సేకరించి టీ హబ్ ద్వారా పరీక్షలు చేయించి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నట్లయితే చికిత్స అందించవలెను అని తెలియజేయడం జరిగింది ప్రతి ఒక్కరూ హెడ్క్వార్టర్ మైంటైన్ చేసి



ప్రజలకు అన్ని విధాలుగా వైద్యం అన్వే విధంగా చూడాలని ఆదేశించడం అయినది. ఈ కార్యక్రమంలో భద్రాచలం డివిజన్ హెల్త్ ప్రొవైడర్స్ ఎం.ఎల్.హెచ్.పి.యస్ డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ సిబ్బంది కృష్ణయ్య, ముత్యాలరావు డి.పి.ఎం.ఓ పాల్గొనడం జరిగినది.

## రాష్ట్రస్థాయి ఫొటోగ్రఫీలో

# గురువారెడ్డికి ఉత్తమ బహుమతి



**ఖమ్మం : కెరటం న్యూస్**

రాష్ట్రస్థాయి ఫొటోగ్రఫీలో ఖమ్మం నగరానికి చెందిన పి. గురువారెడ్డి(జి.ఆర్) ఉత్తమ బహుమతిని సాధించారు. తెలంగాణ ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ శ్రీ శక్తి ఫొటో ప్రోస్, ఫొటో టెక్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఫొటో ట్రేడ్ ఎక్స్పో-2022 వెడ్డింగ్ ఫొటోగ్రఫిలో ఆయనకు ఈ పురస్కారం లభించింది. ఇటీవల హైదరాబాద్లో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ సినిమాటోగ్రాఫర్ సెంథిల్ కుమార్ చేతుల మీదుగా గురువారెడ్డి (జి.ఆర్) ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి జగదీష్ రెడ్డి, సినిమాటోగ్రాఫర్లు, రాష్ట్రస్థాయి ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు. అదేవిధంగా గురువారెడ్డికి ఈ పురస్కారం రావడంపట్ల నగరానికి చెందిన ప్రముఖ ఫొటోగ్రాఫర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం



**కొణిజర్ల, కెరటం న్యూస్**

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మూడవ మహాసభలు డిసెంబర్ 29, 30, 31న ఖమ్మంలో జరుగుతున్నాయని 29న లక్ష మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం తెలిపారు. శనివారం మండల పరిధిలో తీగల బంజర, మంగాపురం, రత్నాపురంలో మహాసభల విజయవంతం సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తేయాలని కుట్ర చేస్తుందని పేదల పట్ల పాలకులకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు. వ్యవసాయ కార్మికులు రైతులు కార్మికుల జీవితాలు రోజురోజుకీ దిగజారి పోతుందని పాలకుల విధానాల ఫలితంగా వ్యవసాయ రంగం తేవాలా తీస్తుందని ఆయన అన్నారు డిసెంబర్ 5న ఖమ్మం లో లక్ష మందితో జరుగు బహిరంగ సభలో వ్యవసాయ కార్మికులు రైతులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా కేరళ ముఖ్యమంత్రి పినరాయి విజయన్ హాజరవుతున్నట్లు తెలిపారు ప్రచారంలో మండల నాయకులు కట్టా రాంబాబు, శాఖ కార్యదర్శి షేక్ మహబూబ్ అలీ, దుగ్గినేని అజయ్ కుమార్, ఎం ఎల్లయ్య, చింతనబోయిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# సిఐటియు నూతన జిల్లా కమిటీ ఎన్నిక




**భద్రాచలం కెరటం న్యూస్**

ఆదివాసి సమస్యలపై స్పందించని ఏటూరునాగారం ఐటీడీఏ పిఓని బదిలీ చేయాలి ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్ ది 19 -11-2022 న ఏటూర్ నాగారం ఐటిడిఏ కార్యాలయం ఆవరణలో ఆదివాసి మహిళా సంక్షేమ పరిషత్ రిలే నిరాహార దీక్షలు గత 23 రోజులుగా కొనసాగుతున్నాయి. ఈ దీక్షలను ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 వ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసి సమస్యలపై ప్రత్యేక పాలనాధికారిని ప్రభుత్వ నియమించినప్పటికీ ఏటూర్ నాగారం ఐటీడీఏ పీవో మండల పరిధిలోని ఆదివాసి సమస్యలపై పిఓ కార్యాలయానికి వచ్చిన ఆదివాసి ప్రజలను గంటల తరబడి కాలయాపన చేపయిస్తూ ఆదివాసీలను అవమానపరుస్తూ గిరిజనేతరులకు ప్రాధాన్యత ఇస్తూ వారితో గంటల తరబడి మంతనాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఐటీడీఏ పిఓ ఉన్నది ఆదివాసుల సమస్యలు తెలుసుకుని పరిష్కరించడాని కా లేక అగ్రవర్ణాలకు అనుకూలంగా పని చేయడానికా అని ఆరోపించారు ఏజన్సీ చట్టాలపై అవగాహన లేని.ఏజెన్సీ ప్రాంత నిబంధనలను గౌరవించని కనీసం ఆదివాసి సమస్యలపై చిత్తశుద్ధి లేకుండా పని చేస్తున్న ఐటీడీఏ పిఓ ను బదిలీ చేసి అవగాహన కలిగిన ఐఏఎస్ అధికారిని పి ఓ గా నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రస్తుత ఐటీడీఏ పీవో బాధ్యతలు చేపట్టిన నుంచి ఆదివాసి గ్రామాలను పర్యటించిన సందర్భాలు శూన్యం అని ఎద్దేవ చేశారు. ఏజెన్సీ చట్టాలకు అనుగుణంగా ప్రత్యేక నిబంధనలపై ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండు చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి మహిళా సంక్షేమ పరిషత్ ములుగు అధ్యక్షురాలు బోదే బోయిన స్వాతి, ప్రధాన కార్యదర్శి చేల శమంతకమణి, కొప్పుల సరిత, భద్రాచలం డివిజన్ అధ్యక్షులు సోంది మల్లుదొర, ఏటూర్ నాగారం మండల అధ్యక్షురాలు పాయం భారతి, ఉపాధ్యక్షురాలు సోలం అరుణకుమారి, యాలం రామలక్ష్మి, గౌరమ్మ, నిర్మల, రమ్య, తుర్స కృష్ణ బాబు, పాల్గొన్నారు.

# విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ కీలక దశ

## ఎంపీడీవో కే జమలారెడ్డి



**నేలకొండపల్లి, నవంబర్ 19, కెరటం న్యూస్**

విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ విద్యాభ్యాసం అత్యంత కీలకమైనదని ఈ దశలో సరైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని విద్యార్థులు ముందుకు సాగాలని ఎంపీడీవో కే జమలారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు స్వాగతం పలుకుతూ విందు ఏర్పాటు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ఎస్ఎన్ శాస్త్రి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీడీవో మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా చదువులో రాణిస్తూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. కళాశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి, కళాశాలలో అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు మండల అభివృద్ధి విభాగం ద్వారా తనవంతు కృషి చేస్తానని అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో ఆర్ సునీత, అధ్యాపకులు సత్యనారాయణరెడ్డి, గురవయ్య, ఆమోస్, భరత్, సూర్య ప్రకాష్, హేన, రమాదేవి, భాస్కర్, లక్ష్మణ్, ప్రమోద, బాలకృష్ణ, రవి, శివ, తిలక్, పాషా, లక్ష్మి, వెంకటనారాయణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్పీజీ సరఫరాలో ఫిర్యాదులు లేకుండా చర్యలు తీసుకోవాలి



**ఖమ్మం, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లాలో ఎల్పీజీ సరఫరా సజావుగా చేపట్టాలని అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్ అన్నారు శనివారం కలెక్టరేట్ లోని ప్రజ్ఞ సమావేశ మందిరంలో ఎల్పీజీ పంపిణీదారులతో ఎల్పీజీ సరఫరాపై అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎల్పీజీ సరఫరాలో ఫిర్యాదులు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. బుకింగ్ సీనియారిటీ ప్రకారం వినియోగదారులకు ఎల్పీజీ రీఫిల్ ఖచ్చితంగా పంపిణీ చేయాలన్నారు. వినియోగదారుల నుండి అదనపు రవాణా చార్జీలు వసూలు చేసే పంపిణీదారులపై చర్య తీసుకోవాలన్నారు. రీఫిల్ డెలివరీ బాయ్ లు ఎల్పీజీ సిలిండర్ ను వినియోగదారుడి డోర్ స్టెప్ వద్ద డెలివరీ చేయాలని, రీఫిల్ డెలివరీ సమయంలో ఎల్పీజీ రీఫిల్ సిలిండర్ నెంబర్, వినియోగదారుల డొమెస్టిక్ గ్యాస్ కన్స్యూమర్ కార్డ్ బుక్ లెట్ లో నమోదు చేయాలన్నారు రోజువారీ వ్యాపారంలో నాన్ డొమెస్టిక్ ఎల్పీజీ ని ఉపయోగిస్తున్న అన్ని సంస్థలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, డొమెస్టిక్ రీఫిల్ ఉపయోగిస్తే, కంట్రోల్ ఆర్డర్ ప్రకారం కేసులు బుక్ చేయాలన్నారు. అనధికార ప్రాంగణాల్లో డొమెస్టిక్ సిలిండర్లను భద్రపరచి, అక్కడి నుండి ఆపరేట్ చేస్తే, అట్టి సిలిండర్లను సీజ్ చేయడంతో పాటు ఆ డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఎల్పీజీ డీలర్లు సూచనలు ఖచ్చితంగా పాటించాలని, ఎల్పీజీ సజావు సరఫరాకు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, రాష్ట్ర ఎల్పీజీ డీలర్ల సంఘం అధ్యక్షులు ఎం. వెంకటేశ్వర రావు, జిల్లా అధ్యక్షులు కిరణ్ బాబు, ఎల్పీజీ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంఘం మహాసభలను జయప్రదం చేయండి

## రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు పిలుపు

**నేలకొండపల్లి, నవంబర్ 19, కెరటం న్యూస్**

ఈ నెల 27, 28, 29 తేదీలలో నల్లగొండ పట్టణంలో జరిగే తెలంగాణ రైతు సంఘం రెండవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర నాయకులు గొడవర్తి నాగేశ్వరావు పిలుపునిచ్చారు. మహాసభలు జయప్రదం కోరుతూ తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని చెన్నారం, ముఠాపురం, రాజేశ్వరపురం తదితర గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నారం గ్రామంలో తెలంగాణ రైతు సంఘం జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. నేడు రైతులు అనేక వ్యయ ప్రయాసల కోర్చి సాగుచేసిన పంట ఉత్పత్తులకు ప్రభుత్వం సరైన గిట్టుబాటు ధరలు కల్పించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న సమర్థ విధానాల ఫలితంగా పెట్టుబడులు పెరిగి, పంట ఉత్పత్తులు తగ్గి సరైన గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతులను వ్యవసాయానికి దూరం చేసి కార్పొరేట్లకు కట్టబెట్టే కేంద్ర ప్రభుత్వ కుట్రలను దేశవ్యాప్త రైతాంగం ఏడాదికి పైగా ఆందోళనలు నిర్వహించి తిప్పి కొట్టడంతో నల్ల చట్టాలను వెనక్కి తీసుకుందన్నారు. రానున్న రోజులలో రైతు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధరలు కల్పించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణాలను ఏకకాలంలో మాఫీ చేయాలని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలపై ఐక్యంగా ఉద్యమించేందుకు ఈ మహాసభలలో అవసరమైన భవిష్యత్తు ఉద్యమ కార్యచరణను రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలకు తెలంగాణ రైతు సంఘం జాతీయ నాయకులు విజ్జు కృష్ణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పోతినేని సుదర్శన్ రావు, సాగర్ తదితరులు హాజరవుతారన్నారు. ఈ మహాసభలలో రైతాంగం, మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి రచ్చ నరసింహారావు, నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, ఎస్కే మస్తాన్, రామదాసు, నాగేశ్వరరావు, లక్ష్మయ్య, తిరుమలి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్

**చర్ల, కెరటం న్యూస్**

మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నవంబర్ ఇరవై ఒకటవ తారీకు నుండీ ఇరవై రెండూ ఇరవై మూడు వ తారికు ల వరకు చర్ల పోలీస్ స్టేషన్లో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించ బడుతుందని చర్ల సి ఐ బి. అశోక్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తం గా ఉన్న ఆశక్తి గల క్రీడాకారులు చర్ల పోలీస్ స్టేషన్ నందు జరగబోయే వాలీబాల్ టోర్నమెంట్ లో పాల్గొనుటకై టీమ్ లను నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ జరగబోయే మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నూ జిల్లా ఎస్పీ వినీత్ ఐపీఎస్, ఓఎస్డి సాయి మనోహర్, భద్రాచలం ఏ ఎస్ పి రోహిత్ రాజ్ ఐపీఎస్ల చేతుల మీదుగా ప్రారంభించ నున్నారని సి ఐ బి. అశోక్ తెలిపారు.



# ఎంపీ అరవింద్ ఇకనైనా భాష మార్చుకో..

## విలేకరుల సమావేశంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర హెచ్చరిక

వనం నాగయ్య, కెరటం న్యూస్

**ఎంపీ ధర్మపురి అరవింద్.. ఇకనైనా నీ భాష మార్చుకో..'** అని ఎంపీ (రాజ్యసభ సభ్యుడు) వద్దిరాజు రవిచంద్ర హితవు చెప్పారు. బీజేపీ ఎంపీ అరవింద్ వ్యవహార శైలి చూస్తే రాష్ట్రంలో టీఆర్ఎస్ ను ఖతం చేసేందుకు కాంగ్రెస్, బీజేపీ కార్యాచరణ చేస్తున్నాయన్న అనుమానం కలుగుతోందన్నారు. నిరంతరం శ్రమిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చి దిద్దుతున్న ముఖ్య మంత్రి కేసీఆర్ పైనా, ఆయన కుటుంబ సభ్యులపైనా అవాకులు చవాకులు పేలినా, ఎమ్మెల్సీ కవితపై నోరు జారినా తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోబోదని స్పష్టం చేశారు. ఖమ్మంలోని ఎంపీ వద్దిరాజు తన నివాసంలో శనివారం సాయంత్రం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఎంపీ అరవింద్ తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని, అరవింద్ ఉపయోగించే భాష అతి జుగుప్సాకరంగా ఉందని ధ్వజమెత్తారు. టీఆర్ ఎస్, బీజేపీ మధ్య జరిగే విషయాన్ని కులానికి అంటగట్టడం రాజ్యంగ పదవిలో ఉన్న వారికి ఎంతమాత్రమూ తగదన్నారు. అరవింద్‌కు నిజంగా ధైర్యముంటే ఎన్నికల సమయంలో నిజామాబాద్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చా లని, పునర్విభజన చట్టంలోని హామీలు అమలుచేసేలా కేంద్రాన్ని ఒప్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆడబిడ్డగా, ఉద్యమ నేతగా ఆదరణ పొందిన కవితపై చౌకబారు విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నేత మల్లికార్జున ఖర్గేతో కవిత మాట్లాడారంటూ పదేపదే తప్పుడు ప్రచారాలు చేస్తూ టీఆర్ఎస్ శ్రేణుల సహనాన్ని పరీక్షించొద్దని సూచించారు. కాంగ్రెస్లోని అంతర్గత సమాచారం బీజేపీకి తెలుస్తున్నదంటే ఆ రెండు పార్టీలు ఢిల్లీ స్థాయిలో పనిచేస్తున్నా యనే అనుమానం కలుగుతోందన్నారు. ఇదే క్రమంలో టీఆర్ఎస్ ను ఇబ్బంది



పెట్టడానికి అవి కార్యాచరణ చేస్తున్నా యన్న అనుమానం కూడా బలపడు తోందని అన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలు దేశవ్యా ప్తంగా ఆదరణ పొందు తున్నాయని అన్నారు. నిజామాబాద్ ఎంపీకి దమ్ముంటే బయ్యారం ఉక్కు కర్మాగారం, ఖాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ కోసం కేంద్రంపై పోరాడాలని డిమాండ్ చేశారు. అరవింద్ వ్యవహార శైలి వల్లనే నిజామాబాద్ లో వివాదాలు జరుగుతున్నాయని, ఆయన దుందుడుకు వైఖరి, భాష వంటివే ఘర్షణలకు కారణమవు తున్నాయని స్పష్టం చేశారు. అరవింద్ రాజకీయ నాయకుడని, ఆయనపై దాడి జరిగితే కులం రంగు పులమడం సమం జసం కాదని అన్నారు. ఎంపీ అరవింద్ ఏరోజూ మున్నూరుకాపు సంఘ సమావేశాలకు రాలేదని, అటువంటి వ్యక్తి ఇప్పుడు తనపై జరిగిన దాడికి కులాన్ని ఆపాదించుకోవడం విడ్డూరమని అన్నారు. ఎంపీ అరవింద్ కేంద్రంలో అధికారంలో బీజేపీలో కొనసాగుతూ కూడా పసుపు రైతుల సమస్యలను పరిష్కరించలేక పోయారని విమర్శించారు. విలేకరుల సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్రతో పాటు మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు పారా నాగేశ్వరరావు, రాష్ట్ర నాయ కులు ఆకుల గాంధీ, జాబిశెట్టి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

### సామరస్యంగా

# సమస్యలు పరిష్కరించుకోవాలి

## ఖమ్మం వర్తక సంఘం పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవంలో ఎంపీ నామ





వనం నాగయ్య, కెరటం న్యూస్

నేటి డిజిటల్ వ్యాపార రంగంలో కాలాను గుణంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా అంతా అవగాహనతో వ్యాపారాలు చేసుకోవాల్సిన అవసరం ఉందని టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు అన్నారు .శనివారం రాత్రి జరిగిన ఖమ్మం చాంబర్ కామర్స్ నూతన పాలక వర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో నామ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నూతన పాలక వర్గానికి నామఅభినందనలు తెలిపారు.ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ కు గొప్ప చరిత్ర ఉందన్నారు.వ్యాపార రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా వ్యాపారాలు వృద్ధి చెందాలన్నారు. సమస్యలేమైన ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం వ్యాపార అనుకూల ప్రభుత్వం అన్నారు. వ్యాపార వర్గాలకు కావాల్సిన అన్ని వసతులు, సౌకర్యాలు కల్పిస్తుం దన్నారు. తాను పార్ల మెంట్ కామర్స్ కమిటీలో మెంబర్‌గా ఉన్నానని, సమస్యలు చర్చించుకుని తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిస్కారానికి కృషి చేస్తానని తెలిపారు. జీఎస్టీ వాటి విషయంలో చర్చ అవసరమన్నారు. మీకు మీరే కూర్చొని సమస్యలు పరిష్కరించుకుంటే ఏ సమస్యా ఉండదని, ఈ రోజు అన్నదమ్ముల మద్యే ఎన్నో సమస్యలుంటున్నాయి... అంతా కూర్చొని చేర్చించుకుంటే అన్ని సమస్యలు తీరుతాయని నామ అన్నారు. ఇంకా ఈ సమావేశంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర, ఎమ్మెల్సీ తాత మధు,ప్రజా ప్రతినిధులు, వ్యాపార ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామను వ్యాపారులు సన్మానించారు.